# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 08 నవంబర్ 2024

Digital Edition


## ఒకే ఒక్కడు సీఎం రేవంత్ రెడ్డి




ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేపు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

## చంద్రబాబు కృషి వల్లే ఐటీ రంగం అభివృద్ధి



ప్రజా గొంతుక డెస్క్ ఉన్నత విద్య కోసం తాను కూడా విదేశాలకు వెళ్లి వచ్చానని మంత్రి లోకేశ్ తెలిపారు. మనకు, విదేశాల్లో ఉన్నత విద్యకు తేడాలు ఉన్నాయని చెప్పారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేశ్ హాజరై మాట్లాడారు. విదేశాల్లో పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు ఉండరని చెప్పారు. అంతర్జాతీయ కంపెనీల్లో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉన్నారని పేర్కొన్నారు.ఐటీ రంగం అభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషి వల్లే అద్భుత ఫలితాలు వచ్చాయి. దీంతో మన విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. విదేశాల్లో ఇప్పుడు మన తెలుగు వాళ్లు మంచి స్థానాల్లో ఉన్నారు. గెలవడం కోసం నిలబడాలన్న మాటను విద్యార్థులు గుర్తు పెట్టుకోవాలి. అంతర్జాతీయ పరిణామాల గురించి అవగాహనతో ఉండాలి. రాబోయే 25 ఏళ్లలో ఇండియా మరింత అభివృద్ధి చెందనుంది. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ప్రపంచ ఆర్థికశక్తిగా భారత్ ఎదిగేందుకు అవకాశం ఉంది" అని లోకేశ్ తెలిపారు.

## రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయి



ప్రజా గొంతుక డెస్క్ నిబంధనలు పాటించకుండా అరెస్టు చేస్తున్నారు.. కేసుల మీద కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారంటూ వైఆర్సీపీ చీఫ్ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కుటుంబసభ్యులను కూడా స్టేషన్లకు తీసుకెళ్తున్నారని.. డీజీపీ మీద కావాలనే ఒత్తిడి తెస్తున్నారంటూ పేర్కొన్నారు. నిబంధనలు పాటించకుండా అరెస్టు చేస్తున్నారు.. వ్యతిరేకంగా ఉన్న స్వరాలను తట్టుకోలేక కేసులు పెడుతున్నారని.. ఏపీలో అరాచక పరిస్థితి కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని.. ఆరోపించారు.రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయని.. ప్రశ్నించే వాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు.హామీలు అమలు చేయకుండా అందరినీ మోసం చేస్తున్నారని.. అన్ని వ్యవస్థలను నీరుగార్చి.. నాశనం చేస్తున్నారంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యావ్యవస్థలో సంస్కరణలను నిర్వీర్యం చేశారని.. వైద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మండిపడ్డారు.. టీడీపీ కార్యకర్తలు చెప్పిన వాళ్లకే పథకాలు అందిస్తున్నారని.. ఇప్పటికే లక్షన్నర పెన్షన్లు తొలగించారంటూ జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిందని.. వైఎస్ జగన్ పేర్కొన్నారు

## పెట్టుబడులు తెచ్చినందుకు కేసు పెడతారా?



ప్రజా గొంతుక డెస్క్ " రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు. ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు."జైలుకెళ్లేందుకైనా నేను సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి.. పాదయాత్రకు సిద్ధపడతా. రాజ్భవన్లో కాంగ్రెస్, భాజపా ఒక్కటవుతున్నాయి. ఆ రెండు పార్టీలు ఒక్కటై భారాసను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి. నన్ను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటా. విశ్వనగరాల సరసన హైదరాబాద్ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా-ఈ కా రేసింగ్ను ఏర్పాటు చేశాం.

## డిప్యూటీ సీఎం తో హోంమంత్రి భేటీ..



ప్రజా గొంతుక డెస్క్ హోమ్ మంత్రిపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల అనంతరం ఏపీ రాజకీయాలు వేడెక్కిన విషయం తెలిసిందే.. ఈ విషయంలో హోం మంత్రి అనిత వివరణ ఇచ్చినప్పటికీ.. విమర్శలు మాత్రం ఆగలేదు.. ఈ క్రమంలో హోం మంతి అనిత ఆసక్తికర పోస్ట్ చేశారు.హోంమంత్రిపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల అనంతరం ఏపీ రాజకీయాలు వేడెక్కిన విషయం తెలిసిందే.. ఈ విషయంలో హోం మంత్రి అనిత వివరణ ఇచ్చినప్పటికీ.. విమర్శలు మాత్రం ఆగలేదు.. ఈ క్రమంలో హోం మంత్రి అనిత ఆసక్తికర పోస్ట్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ తో మార్యదపూర్వకంగా సమావేశమైనట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామా హోంశాఖ తీసుకుంటున్న చర్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా గట్టి చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారన్నారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసంప్రతిక్షణం పరిశ్రమించే ప్రజా ప్రభుత్వం తమ కూటమిప్రభుత్వం అంటూ అనిత పేర్కొన్నారు.

## పాదయాత్ర చేస్తున్నావో ప్రజలకు చెప్పు..




ప్రజా గొంతుక డెస్క్ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీలు, బలరాం నాయక్, కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు.. ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మీద బావ బావమరిది తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యక్షంగా రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం.. మిగతా 12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. బావ బావమరిది తల ఎక్కడ పుట్టుకుంటారో అప్పుడు చెప్పుతామని అన్నారు. పేదల పక్షపాతి ప్రభుత్వం కాబట్టి రైతుబంధు కొంచెం ఆలస్యమవుతుందని మంత్రి అన్నారు. తాము ఇచ్చే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకానికి అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిలో విదేశాల సంస్థలకు ఇచ్చిన భూమిని మళ్ళీ తీసుకొస్తున్నాం..

# సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చినఅధికారులతో,

## ఎస్సీ మాదిఅనే చెప్పుకోవాలిబొజ్జ చిన్న మాదిగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ: నవంబర్: 07



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రంలోని వివిధ గ్రామాల శాఖాపురం ముప్పారం, సోమరిగూడెం, గుంటుక గూడెం, పర్యటనలో భాగంగా ఎమ్మార్పీఎస్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ.నా మాదిగ జాతి రక్తసంబంధువులందరికీ నమస్కారం.. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టింది అనగా ( ఇంటింటి సమగ్ర సర్వే) 8, పేజీలు 75 ప్రశ్నలతో కూడిన ఒక బుక్ లెట్ ను తీసుకొని ఎన్యూమరేటర్ (సర్వే చేసే వ్యక్తి) మన ఇంటికి వస్తారు. కావున ప్రతి ఒక్కరూ కులం అనే కాలంలో ఎస్సీఅని ఉప కులము అనే కాలంలో మాదిగ..అని తప్పకుండా రాయించాలి30 ఏండ్లుగా



మనం మన జాతికి రిజర్వేషన్ లల్లో సరైన వాటాలు దక్కక మనం చేసుకోలేక సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయంగాలి నష్టపోయినాము. ఇక వద్దు. నిన్నటి నుండి అనగా తేదీ: 6 నవంబర్ 2024 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయలి అభివృద్ధిని చెయ్యడానికి ఇంటింటికి తిరిగి కుల గణన సర్వే తెలంగాణ రాష్ట్రం అంతట చేపడుతున్న తరుణంలో మనం మన జాతి బిడ్డలను చైతన్య పరిచే అవసరం ఉంది. మాదిగ జాతి బిడ్డలందరూ కుల గణన ఫారం యందు కుల ధ్రువీకరణ అంశం దగ్గర తప్పకుండా (మాదిగ) అని మాత్రమే రాయాలి.అంటే ఉప కులము తప్పకుండా రాయాలిగతంలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో (ఎస్సీ, హరిజన అని మాత్రమే రాయడం-రాయించడం జరిగింది.ఇది జాతి మనుగడకు ప్రమాదం. మనం ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు.:ప్రస్తుతం జనాభా దామాషా ప్రకారం ఎస్సి వర్గీకరణ చెయ్యాల్సిన అవసరం ఉంది.మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నది అని తెలిసినా, మాదిగ కుల గణన ఖచ్చితంగా తెలియాల్సిన అవసరం ఉందిప్రభుత్వం చేసే ఈ కుల గణన పైన రేపటి మన పిల్లల భవిష్యత్ ఆధారపడి ఉంది.కాబట్టి మనం మన వాడల్లో ఉన్న నిరక్షరాస్యులకి అవగాహన కల్పించాలి. ఈ విషయాన్ని అన్ని రకాల సామాజిక మాధ్యమాల ద్వారా వాట్సాప్ గ్రూప్ లల్లో రేపటి సర్వే ఫారం యందు ఖచ్చితంగా కులం : ఎస్సి సబ్ క్యాస్ట్ (.మాదిగ)అని మాత్రమే రాయడం మరవకండి. తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ యువత (పురుషులు-మహిళలు) ముఖ్య భూమిక పోషించాలి. ఈ కార్యక్రమంలో గంటే కంపు వెంకన్న, మోసాల శ్రీను, బొజ్జ ఆశీర్వాదం పోలే, సుదర్శన్ జిల్లా పెద్దలు ఆలంపల్లి శ్రీను,పోలేపల్లి దావీదు ఊట్కూరి వెంకయ్య కొప్పు అశోక్ లింగాల మొగులయ్య లింగాల కాషాయ మాతంగి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్ పూజల ఏర్పాట్లపై సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 07

బొల్లారం మున్సిపాలిటీలో చట్ పూజా ఏర్పాట్ల గురించి పోచమ్మబస్తీ లోనీ దుర్గామాత ఆలయంలో కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర కార్మిక నాయకులు వి వరప్రసాద్ రెడ్డి సమావేశం నిర్వహించారు ఈ నేపథ్యంలో ఆలయాన్ని శుద్ధి చేసి పెయింటింగ్ పనులను పూర్తి చేయాలని సమావేశంలో తీర్మానించారు ఈసారి కూడా చట్ పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వరప్రసాద్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దిననాథ్ రాజారామ్ శ్రీమన్నారాయణ చంద్రశేఖర్ జె.జె సింగ్ అఖిలేష్ సింగ్ ఉద్యానంద్ శ్రవణ్ రాజ్ కుమార్ ముకేశ్ తివారీ లక్కన్ జితేందేర్ ఉదయ్ విజయ్ స్థానికులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి సారు అంబుజా హటావో!

## చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నల్లగొండ నవంబర్: 07ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రామన్నపేట చిట్యాల మండలాల పరిసర ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని తక్షణమే నిలిపివేయాలని గత మూడు నెలలుగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రజలంతా ఒక్కటై వ్యతిరేకిస్తున్న విషయం అందరికీ తెలిసిందే ఈ ఆందోళనలు ఉద్యమ రూపం దాల్చకముందే రద్దు చేయాలని డిమాండ్. ఈ ఫ్యాక్టరీ వల్ల తాగు సాగునీరు వ్యవసాయ భూములు దెబ్బతిని ఏ పంటలు పండక భవిష్యత్తులో ఇక్కడ ప్రజల జీవనం అందాకారమై మొత్తం బీడుబడిపోయి భవిష్యత్తు లో ఎడారిగా మారే అవకాశం ఉంది. దుమ్ము ధూళి తో ప్రజలు అనేక వ్యాధులతోటి వారి ప్రాణాలకే ముప్పు ఉన్నది జీవించే హక్కు కోసం ప్రశ్నించే ఆరాటం దాగి ఉన్నది. మూసి ప్రక్షాళన పేరుతో వలిగొండ మండలానికి పాదయాత్రకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ ప్రాంత ప్రజల విజ్ఞప్తిని ఆమోదించి వెంటనే అంబుజా ఫ్యాక్టరీని రద్దుచేసి పంట పొలాలను ప్రజలను రోగాల బారిన భయంకర జబ్బుల బారిన పడకుండా కాపాడాలని. ఈ ప్రాంతాన్ని ఎలాంటి అభివృద్ధి గత ఉమ్మడి రాష్ట్రంలో స్వరాష్ట్రంలో



భవిష్యత్తులో ప్రభుత్వాలు చేయకపోయినా పర్వాలేదు కానీ ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు తీసి పంట పొలాలను నాశనం చేసే అంబుజా ఫ్యాక్టరీ నే కాకుండా ఏ కాలుష్య ఫ్యాక్టరీలను కూడా భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయొద్దని ఆజ్ నహీ తో ఫిర్ కబీ నహీ! అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 23 నా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజా సంఘాలు ,అన్ని రాజకీయ పార్టీలు ,ప్రజలు, రైతులు ముక్తకంఠంతో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని పెద్ద ఎత్తున వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేయడం తో పాటు వారి అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగింది .ఇక్కడి ప్రజల నిర్ణయానికి విలువ ఇచ్చి ముఖ్యమంత్రి అంబుజా హటావో! రామన్నపేట చిట్యాల మండలాలు బచావో! ఇక్కడి ప్రజల కు మద్దతుగా ముఖ్యమంత్రి నిలబడాలని వాళ్ళ గొంతులో గొంతు కావాలని ఇక్కడి ప్రజల మనుగడ ప్రశ్నార్ధకం అయినప్పుడు ఎవరి కోసం మూసీ ప్రక్షాళన అని అందుకే ఇక్కడి ప్రజలు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు చేసిన తరువాతనే రావాలని లేని ఎడల ప్రజలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ఛట్ పూజ సందర్భంగా చెరుకు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 07

ఉత్తరాది ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఛట్ పూజ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని ఎం డి ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ఉత్తరాది ప్రజలకు చెరుకును పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్న నియోజకవర్గంగా నిలిచిందని చెప్పారు దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఈ నియోజకవర్గంలో నివసిస్తున్నారు అందరి సంక్షేమం మరియు ఆర్థిక అభ్యున్నతి కోసం తన సంస్థ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారుమీకు మీ కుటుంబ సభ్యులకు ఛట్ పూజ శుభాకాంక్షలు



# ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా సాగేలాప్రజాప్రభుత్వం చర్యలు..

## ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి – హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా: నవంబర్:07

ప్రతీ ఉమ్మడి జిల్లాకో ప్రత్యేక అధికారిగా ఐఏఎస్ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సమర్థంగా అమలుచేసేందుకప్రతీ ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక ఐఏఎస్ నియామకంప్రత్యేక అధికారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలవెళ్లి పరిశీలించాలి సమస్యను వెంటనే పరిష్కరించాలి.రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని జిల్లాల్లోకొనుగోళ్లు చేపట్టాలిఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి – హాలియా మున్సిపాలిటీ చైర్ పర్సన్



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాహుల్ గాంధీకి బీసీలమంతా రుణపడి ఉంటాం

## సమగ్ర కుల సర్వే తో బీసీలకు పెరుగనున్న రాజకీయ ప్రాతినిధ్యం నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 07తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచుతామని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ అగ్ర నేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి బీసీలమంతా రుణపడి ఉంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు సోమవారం ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కులగణనకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హైదరాబాద్ బోయిన్ పల్లి లోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో ఏర్పాటు చేసిన సంప్రదింపులు సలహాల సదస్సు కు రాహుల్ గాంధీ పాల్గొన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న అనంతరం నీలం మధు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ద్వారా చేపట్టిన కులగణన తో బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని నీలం మధు స్పష్టం చేశారు



ఈ కులగణన తో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడంతో పాటు వెనుకబడిన తరగతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ సర్వే తోడ్పడుతుందన్నారుఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు న్యాయం చేసే విధంగా నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పీసీసీ ప్రజా ప్రతినిధులందరికీ బీసీ వర్గాల పక్షాన నీలం మధు ధన్యవాదాలు తెలిపారు

# మలి దశ ఉద్యమకారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి జన్మ దిన వేడుకలు

పజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: నవంబర్:07




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా వాస్తవ్యులు అయినటువంటి వాసికర్ల వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మిత్రులు పాల్గొంటారు

# మధ్యాహ్న భోజన బిల్లులు తన అకౌంట్లో వేసుకున్న ప్రిన్సిపాల్ నుతక్షణమే సస్పెండ్ చేయాలిఎస్ఎఫ్ఐ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్ :07

నల్లగొండ జిల్లా చందూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజన బిల్లులు తన అకౌంట్లో వేసుకున్న ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థుల కడుపు కొట్టిన ప్రిన్సిపల్ వైఖరి కి నిరసనగా ఖాళీ ప్లేట్లతో పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ నవదీప్ కిరణ్ సంపత్ కళ్యాణ్ మనోజ్ సన్నీ మున్నా దగడ్ సాయి జోసెఫ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




## మధ్యాహ్న భోజన బిల్లులు తన అకౌంట్లో వేసుకున్న ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి ఎస్ఎఫ్ఐ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్ :07

నల్లగొండ జిల్లా చందూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజన బిల్లులు తన అకౌంట్లో వేసుకున్న ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థుల కడుపు కొట్టిన ప్రిన్సిపల్ వైఖరి కి నిరసనగా ఖాళీ ప్లేట్లతో పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ నవదీప్ కిరణ్ సంపత్ కళ్యాణ్ మనోజ్ సన్నీ మున్నా దగడ్ సాయి జోసెఫ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే నివాసానికి సమగ్ర సర్వే స్టిక్కర్ వేసిన ఎన్యుమరేటర్లు



**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే.. ఇందులో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఎన్యూమరేటర్లు గోడకు స్టిక్కర్ ను అతికించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు.

# ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ఇవాళ్టి నుంచి మూడు రోజులపాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు.85 వేల మంది సిబ్బందితో సమగ్ర ఇంటింటి సర్వే :85 వేల మంది సిబ్బంది సమగ్ర ఇంటింటికి సర్వేలో పాల్గొంటున్నారు. తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తైన తర్వాత ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు. కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉపప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారు.అధికారులు ఏయే వివరాలను సేకరిస్తారంటే? :కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఇప్పటి వరకు విద్య, ఉద్యోగాల్లో పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు గత ఐదేళ్లుగా పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు, వాటిని దేని కోసం ఉపయోగించారన్న అంశాలు సైతం అడుగుతారు.

# ప్రాథమిక పాఠశాల నిర్మించేంతవరకు నా ఇంటిని బడిగా నడుపుతా.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
క్రమశిక్షణను నేర్పిస్తూ పాఠశాల టైమింగ్స్ ను అలవాటు చేస్తా.
మూల ఆదివాసి గ్రామ పెద్దమనిషి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సుబ్బంపేట పంచాయతీ పరిధిలోనీ ఆదివాసి గ్రామాలైన రాజయ్య నగర్, క్రాంతి పురం గ్రామాల పరిధిలో విద్యార్థులు ఉన్నప్పటికీ అధికారులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మించలేదు దాని కారణంగా ఈ రెండు గ్రామాల పరిధిలో ఉన్న విద్యార్థులు ఇతర పంచాయతీ అయినా కొయ్యూరులో ఉన్న బడికి రెండు కిలోమీటర్లు ప్రయాణం చేసి వెళ్తున్నారు. వెళ్లే క్రమంలో అటవీ ప్రాంతం అయినందున విద్యార్థులకు పాముల నుండి కుక్కల నుండి నక్కల నుండి పందుల నుండి ప్రాణ హాని జరిగే అవకాశం ఉంటుంది.దారి పొడవునా వాగులు ఉండడం వలన అవి దాటే సందర్భంలో కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది అంతేకాకుండా అడవి అయినందున దారి తప్పే అవకాశం కూడా ఉంటుంది అలాగే ప్రధాన రహదారి దాటే సందర్భంగా యాక్సిడెంట్లు జరిగే అవకాశం కూడా ఉంటుంది ఈ భయం కారణంగానే తల్లిదండ్రులు విద్యార్థులను చదువులు మానిపించిన పరిస్థితి ఈ రెండు గ్రామాల పరిధిలో నెలకొన్నది తల్లిదండ్రుల భయం కారణంగా పిల్లల్ని బడికి పంపించడం లేదు విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అలా ఎన్నటికీ జరగవద్దని ఆదివాసి బిడ్డలు చదువుకోకపోతే భవిష్యత్తులో వారు ఈ సమాజంలో గౌరవంగా బ్రతకలేనని గుర్తించి ఆ గ్రామ పెద్దమనిషి అయిన రేగ ఆంధ్రయ తన ఇంటిని పాఠశాలగా మార్చి ప్రాథమిక విద్యకు సంబంధించిన చార్టులు ఇతర పుస్తకాలు తీసుకువచ్చి తానే స్వయంగా తన శక్తి మేరకు విద్యార్థులకు బోధన చేస్తున్నాడు.పాఠశాల టైమింగ్ పాటిస్తూ ఆటలు ఆడిస్తున్నాడు.

# సి యం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన సూరం శెట్టి కిషోర్ 6,30,000రూ. ల చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు హాస్పటల్లో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కొరకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ అందజేయడం జరిగింది. మధిర -2, సిద్దినేని గూడెం రొంపిమళ్ళ, కంభంపాడు మల్లారం రాయపట్నం నక్కలగరువు మడుపల్లి మాటూరుపెట మహాదేవపురం సిరిపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 6,30,000రూ. ల విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరి వంశీకృష్ణ పులిబండ్ల చిట్టిబాబు మువ్వ వెంకయ్య బాబు పత్తేపరపు సంగయ్య మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు బోల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు మోదుగు బాబు ఆదిములం శ్రీనివాసరావు మైలవరపు చక్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి దేవిడ్, లక్ష్మారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు

## పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 7 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గంగాయ్య పల్లి గ్రామానికి చెందిన మల్లమ్మ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 55,000 వేల రూపాయల చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అందజేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, జిల్లా జడ్పీ మాజీ ఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,గంగాయ్య పల్లి గ్రామ స్థానిక మాజీ ఉప సర్పంచ్ పవన్ గుప్తా, అశోక్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు ప్రారంభోత్సవ

## కేంద్రాలలో పాల్గొన్న సుహాసిని రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 7 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పలు గ్రామాలలో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాలలో పాల్గొన్న నూతనంగా ఎన్నికైన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ప్రారంభం చేయడం జరిగింది. అలాగే పిల్లుట్ల గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ గారి గృహ నివాసానికి రావడం జరిగింది అలాగే సువాసిని రెడ్డి గారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే పిల్లుట్ల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో పర్యటన చేయడం జరిగింది రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వడ్లు తొందరగా పోవడానికి నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని రైతులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,ప్రముఖ సంఘ సేవకులు,సేవారత్న అవార్డు గ్రహీత కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కరుణాకర్ రెడ్డి, నవీన్ గుప్తా,ఎక్స్ జెడ్పిటిసి కమలా పుల్ సింగ్, గాండ్ల కిష్టయ్య బండారి సాయి కిరణ్,కుమ్మరి నాగరాజు,గుల్లయ్య గారి రవీందర్, పిల్లి మణికంఠ,కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక సాయం అందజేసిన కొండూరు.భాస్కర్



వలిగొండ నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల కేంద్రంలో. ఇటీవలన. మూసిలో పడి మరణించిన చిన్నారుల కుటుంబాలను గురువారం కాంగ్రెస్ నాయకుడు కొండూరు. భాస్కర్ పరామర్శించి వారికి 10000/ రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న,బత్తిని నగేష్ ,కళ్లెం మారయ్య, ఎదురుగట్ల రాములు, ఉపేందర్ మైసొల్ల ప్రవీణ్ ,బాల నరసింహ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న

# భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా పనిచేస్తున్న మాదుగుల సత్యనారాయణ హెచ్ జి నెంబర్ 901 భార్యకు బ్రెయిన్ స్ట్రోక్ రావడం వలన వైద్యం కోసం హైదరాబాద్ తరలించడం జరిగింది. ఆమె అనారోగ్య దృష్ట్యా హైదరాబాదులో బ్రెయిన్ సర్జరీ చేయడం జరిగింది. ఇంకా ఆమె పూర్తిగా కోలుకోలేదు, ఆపరేషన్ తర్వాత ప్రతిరోజు ఫిజియోథెరపీ కోసం 30000 ఖర్చు అవుతుండగా అతని ఆర్థిక స్తోమతను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ వారి సిబ్బంది కలిసి మానవతా దృక్పథంతో ఆమె వైద్యం కోసం 22,000 డబ్బులను హెూంగార్డ్స్ ఇంచార్జ్ శేషు కి అందజేయడం జరిగింది. హెూంగార్డు కుటుంబానికి సహాయం చేసిన ట్రాఫిక్ ఎస్ఐ వారి సిబ్బందికి హెూంగార్డ్స్ తరఫున శేషు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈ నెల 9న సదరు..

## సమ్మేళనం విజయవంతం చేయాలి



వలిగొండ నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి

ఈనెల తొమ్మిదిన భువనగిరిలో జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళన విజయవంతం చేయాలని జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు వేల్పుల యాధ మల్లయ్య యాదవ్ అన్నారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 9 సాయంత్రం 6 గంటలకు సాయిబాబా గుడి నుండి జూనియర్ కాలేజ్ వరకు యాదవ బలగంతో దున్నపోతులతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ క్యామ మల్లేశం . లింగం యాదవ్ పృథ్వీరాజ్ యాదవ్ బేరి రామచంద్ర యాదవ్ తదితరులు హాజరవుతున్నారని జిల్లాలోని యాదవ సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు ఈ సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకదారుల యూనియన్ డైరెక్టర్ దేశబోయిన సూర్యనారాయణ జిల్లా యాదవ సంఘం నాయకులు కావట్టి .ఉప్పలయ్య. కొత్త వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు తీవ్ర గాయాలు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మందా అశోక్

కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం గ్రామానికి చెందిన అల్లూరి పిచ్చమ్మ వింజమూరు కళ్యాణి ఇద్దరు మహిళలు ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి గ్రామంలో తమ బంధువుల ఇంటి వద్ద నిర్వహిస్తున్న దశదినకర్మకు హాజరయ్యేందుకు. వారు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బోనకల్ మండలం బోర్డర్లో గల వత్సవాయి గ్రామ ఎంట్రన్స్ లో చెక్ పోస్ట్ వద్ద వారు పయనిస్తున్న దిశక్ర వాహనం అదుపుతప్పి కింద పడటం జరిగింది.. వాహనం నడుపుతున్న వింజమూరు కళ్యాణి స్పృహ కోల్పోగా పిచ్చెమ్మకు నుదుటిపై ముఖంపై తీవ్ర గాయాలు అయ్యాయి. ఇది గమనించిన స్థానికులు కొందరు బోనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది..

# మాదిగలను మోసం చేస్తున్న

## కాంగ్రెస్ ప్రభుత్వం పొట్ట మురళి మాదిగ



ప్రజా గొంతుక నవంబర్ 7 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ

ఎమ్మార్పీఎస్- టి ఎస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన టి వి. తీర్పును తెలంగాణ రాష్ట్రం స్వాగతిస్తుందని మాయ మాటలు చెప్పి ఇప్పటివరకు వర్గీకరణ గురించి ఉత్తర్వులు జారీ చేయకపోవడం సిగ్గుచేటు అదే విధంగా నిన్నమన్న జరిగిన ప్రభుత్వ ఉద్యోగాలలో జీవో 55 ప్రకారం ఉద్యోగాలు ఇవ్వకుండా రేవంత్ రెడ్డి కొత్త జీవో 29 ప్రకారం ఉద్యోగాలను ఇవ్వడం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం జరిగిందని రిజర్వేషన్ ప్రకారం మాదిగలకు రావలసిన ఉద్యోగాలు రాకుండ మాదిగ జాతికి అన్యాయం చేయడం జరిగింది అని పొట్ట మురళి మాదిగ ఎం ఆర్ పి ఎస్- టీఎస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది వర్గీకరణ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే నా జాతి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అందుగుల సైదులు మాదిగ చందంపేట మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ దేవరకొండ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తరి గోవర్ధన్ దర్శనం శివ ఎర్ర విజయ్ చాట్లా ప్రశాంత్ రత్నయ్య లక్ష్మణ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు

# సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో

## దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):



గురువారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు, సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. సొంత నిర్ణయాలు తీసుకోకుండా , ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మళ్లీ (రీ స్టిక్కర్స్, రీ సర్వే ) మొదటి నుండి సర్వే నిర్వహించాలని అన్నారు.గ్రామాల్లో ని ప్రజలు పొలాలకు ఉదయం వెళతారు గనుక ఇంట్లో ఉన్న సమయం లో తొందరగా వెళ్ళి సర్వే నిర్వహించాలని, సెల్ఫ్, డిక్లరేషన్ భాష, కోడ్ లను జాగ్రత్తగా నమోదు చేయాలనీ ఆన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ

# పక్కాగా జరగాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి)



తూప్రాన్ మండలం రావెల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు.సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యాచరణ తో ముందుకు పోవాలన్నారు ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకువినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు,ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీంపాక పిచ్చయ్య కు ఘన నివాళులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నల్లగొండ నవంబర్: 07

చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన భీంపాక పిచ్చయ్య దశదిన కార్యక్రమం ఈరోజు స్వగృహంలో నిర్వహించడం జరిగింది. ఎంఎస్ఎఫ్ నకిరేకల్ నియోజకవర్గ నాయకుడు ఏర్పుల రాకేష్ మాదిగ, యువజన కాంగ్రెస్ నాయకులు ఏర్పుల రాజేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పాల కృష్ణ మాదిగ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . మండల వ్యాప్తంగా చర్మకార వృత్తిని నిర్వహిస్తూ ఎంతోమందికి సుపరిచితుడైన పిచ్చయ్య మృతి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, నరేందర్, అజయ్, విజయ్, కుమారులు నరసింహ, లింగస్వామి, గిరి తదితరులు పాల్గొన్నారు.

# మధిర రూరల్ ప్రజలందరికీ పోలీస్ వారి విజ్ఞప్తి..

**ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**




మహిళలు చైన్ స్నాచింగ్ బారిన పడకుండా ఉండడానికి మహిళలకు మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు బంగారు ఆభరణాలు ధరించినపుడు అప్రమత్తంగా మరియు అవగాహనతో ఉండండి. మీరు పబ్లిక్ ప్లేస్‌లో ఉన్నప్పుడు మీ చుట్టూ ఉన్నవారిపై పూర్తి శ్రద్ధ వహించండి.ఒంటరిగా నడుస్తున్నప్పుడు టెక్స్ట్ సందేశాలు మరియు ఫోన్‌లో మాట్లాడటం మానుకోండి.పెద్ద మొత్తంలో డబ్బు లేదా విలువైన ఆభరణాలను బహిరంగంగా ప్రదర్శించడం మరియు తీసుకెళ్లడం మానుకోండి.రాత్రి సమయంలో పార్కులు, ప్లేగ్రౌండ్‌లు మరియు ఖాళీ స్థలాలు వంటి నిర్జన ప్రాంతాల గుండా షార్ట్‌కట్‌లను తీసుకోకుండా ఉండండి.మీ ఇంటి గుమ్మంవరకు మిమ్మల్ని అనుసరించినట్టు అనిపిస్తే జాగ్రత్తగా ఉండండి . మీకు బెదిరింపులు వచ్చినప్పుడు మీరు పోలీసులకు కాల్ చేయగల బహిరంగ ప్రదేశానికి వెళ్లండి.బాగా వెలుతురు ఉన్న మరియు రద్దీగా ఉండే మార్గాలలో ప్రయాణించండి.చీకట్లో నడవడం లేదా పార్కింగ్ చేయడంపార్కులు, ఆట స్థలాలు మరియు ఖాళీ స్థలాలు వంటి నిర్జన ప్రాంతాలు లో ఒంటరిగా ఉండవద్దు.అపరిచితుడిని మీ ఇంటి గుమ్మం వరకు అనుసరించడానికి అనుమతించవద్దు. మీరు బాగా వెలుతురు ఉన్న మరియు రద్దీగా ఉండే మార్గాలలో ప్రయాణించండి.చైన్ స్నాచింగ్‌లను నిరోధించడానికి రోడ్డుపై నడుస్తున్నప్పుడు మొబైల్ ఫోన్‌లలో మాట్లాడటం మానుకోండి.ద్విచక్రవాహనదారులు మిమ్మల్ని అనుసరిస్తే మీరు అప్రమత్తంగా ఉండాలి.ఎవరైనా మీ దగ్గరికి వచ్చి, మీరు మీ డబ్బును పడవేశారని లేదా మీ బట్టలపై కొంత మురికి ఉందని చెప్పి మీ దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తే, జాగ్రత్త వహించండి.మహిళలు మెరిసే ఆకర్షణీయమైన ఆభరణాలను ధరించడం మానుకోండి. మీకు అవసరమైతే, కండువా దుపట్టా లేదా చీరతో కప్పి ఉంచండి. ఈ సమయంలో చాలా స్నాచింగ్‌లు జరుగుతాయి కాబట్టి ఉదయం మరియు సాయంత్రం నడక సమయంలో వదులుగా ఉండే నగలు ఆభరణాలు ధరించడం మానుకోండి.మధ్యాహ్నం లేదా సాయంత్రం తమ పిల్లలను పాఠశాల నుండి తీసుకురావాల్సిన మహిళలు రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నట్లయితే అప్రమత్తంగా ఉండాలి.మీరు ఒక వివాహానికి లేదా ఒక సామాజిక కార్యక్రమానికి హాజరు కాబోతున్నట్లయితే మీకు తెలిసినవాళ్లు ఎవరైనా తోడుగా ఉండేలా చూసుకోండి ఆభరణాలను హ్యాండ్ బ్యాగ్‌లో ఉంచి వేదిక వద్ద ధరించి బయటకు రాగానే తీసేయడం మంచిది.ఎదురుగా వస్తున్న బైకర్ మీ ఆభరణాలపై దృష్టి సారిస్తే, అప్రమత్తంగా ఉండండి. దాన్ని లాక్కోవాలనే ప్రయత్నంలో అతను బహుశా 'యు' టర్న్ తీసుకుంటాడు.చిరునామా గురించి విచారిస్తున్న అపరిచితులతో కమ్యూనికేట్ చేస్తున్నప్పుడు సురక్షితమైన దూరం ఉంచండి.మీ కారును సమీపిస్తున్నప్పుడు, వాహనంలో లేదా చుట్టుపక్కల ముఖ్యంగా వెనుక సీటులో ఎవరూ దాక్కోకుండా చూసుకోండి. కార్ కిటికీలను మూసి ఉంచండి వెంటిలేషన్ కోసం చిన్న ఓపెనింగ్ మినహా మరియు అన్ని సమయాల్లో తలుపులు లాక్ చేయండి.ఇంట్లో ఉన్నప్పుడు, మీరు తలుపు దగ్గరకు రాకముందే మీ కీలను సిద్ధంగా ఉంచుకోండి. మీ ప్రవేశ ప్రాంతం బాగా వెలిగేలా చూసుకోండి. మీరు అపార్ట్‌మెంట్‌లో నివసిస్తుంటే మీ వెనుక ఉన్న లాబీ డోర్‌ను మూసివేయండి.అపరిచితులతో కాంటాక్ట్ ని నివారించండి.ఒంటరిగా బయటకు వెళ్లేటప్పుడు ఆభరణాలు ధరించడం మానుకోండి మరియు నిర్జనమైన రోడ్లు మరియు వీధుల్లో నడవడం మానుకోండి.చైన్-స్నాచర్లను నిరోధించడానికి కర్ర విజిల్ మరియు ఎర్ర మిరప పొడిని తీసుకెళ్లండి. మిమ్మల్ని ఎవరైనా వెంబడిస్తున్నారు అని మీరు భావిస్తే, డైరెక్షన్ ని మార్చండి లేదా వీధిని దాటండి. ఆ వ్యక్తి పట్టుదలగా అలాగే వెంబడిస్తూ ఉంటే, మీరు ఎక్కువ మంది వ్యక్తులు ఉన్న సమీప ప్రదేశానికి పరుగెత్తండి వెంటనే మీ చుట్టుపక్కల ప్రజల సహాయాన్ని కోరండి ఏదైనా దాడి జరిగితే వెంటనే 100కి కాల్ చేయాలని తెలియజేశారు.

## మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్. ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):





గురువారం రాయిన్ పల్లి ప్రాజెక్ట్ రాయిన్ పల్లి గ్రామములో 100% రాయితీ పై చెప పిల్లల విడుదల కార్యక్రమం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలోఒక లక్ష 13 వేల 672 చేప పిల్లలను 1 లక్ష 80 వేల ఖర్చుతో చేప పిల్లలను విడుదల చేసినట్లు చెప్పారు.మెదక్ జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీ 100% రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపాలనేదే ఆశయంగా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని,మత్స్యకారులకు 5 లక్షల ప్రమాద బీమా చేశామని మత్స్యకారులకు చేపలను అమ్మేందుకు 10 లక్షల విలువచేసే వాహనాలను 40% సబ్సిడీ తో అందిస్తున్నట్లుతెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువులల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు.చేప పిల్లలను పెంచి, వాటి ఉపాధిని పొందాలన్నారు. .ఈ కార్యక్రమంలోజిల్లా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడుమానేగాళ్ళ రాంకిష్టయ్య,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీష్ హనుమంతరావు జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, అరి లక్ష్మణ్, మత్స్యశాఖసిబ్బంది సంతోష్, భరత్, డేవిడ్ మల్లేష్ జయరాం,యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 7



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు గురువారం ఉదయం శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిశోర్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 14 నెలలుగా వేతనాలు చెల్లించని ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు

న్యాయం చేయాలని ఉన్నత అధికారులకు ఎలక్ట్రిషియన్ వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా.



ఐటిడిఏ దండేపల్లి డివిజన్ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యుత్ మరమ్మతులతో పాటుగా విద్యుత్ తదితర సేవలు ఎలక్ట్రిషియన్ గా విధులు నిర్వహించినప్పటికి ప్రభుత్వం నుంచి నాకు వేతనాలు రావడం లేదని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం. లింగేశ్వర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గా ఆర్. వి కర్ణన్ విధులు నిర్వర్తించినప్పుడు మొదటగా మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి ఐటిడిఏ డివిజన్ లో ఎలక్ట్రిసియన్ గా నన్ను నియమించడం జరిగినదని నేను చాలా కాలం విధులు నిర్వర్తించిన్నప్పటి వేతనాలు రాలేక కొంతకాలం పని మానివేయడం జరిగిందని అనంతరం దండేపల్లి డివిజన్ లో ఎలక్ట్రిషియన్ స్థానం ఖాళీ ఉందని తెలియడం తో ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కి ఎలక్ట్రిషియన్ గా విధుల్లో కి తీసుకోమని దరఖాస్తు చేసుకోగా ప్రాజెక్టు అధికారి మళ్ళీ దండేపల్లి డివిజన్ లో ఎలక్ట్రిషియన్ గా విధులు నిర్వర్తించమని గత సంవత్సరం జులై నెలలో ఆదేశాలు జారీ చేయగా నేను దండేపల్లి డివిజన్ లో ఎలక్ట్రిషియన్ గా విధుల్లో చేరి 14 నెలలుగా నాకు ఈ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించిన విధులు సక్రమంగా నిర్వర్తించినప్పటికి వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వేతనాలు సక్రమంగా రాకపోవడం మూలంగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నానని ఈ విషయం పై సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు నిజ నిజాలు పరిశీలిస్తూ చొరవ తీసుకుని దీనిపై విచారణ జరిపించి నాకు సకాలంలో వేతనాలు వచ్చేలా చేయగలరని కోరారు.జీతం ఇవ్వాలని డి ఈ ఈ ని సంప్రదించగా అసభ్య పదజాలంతో దూషించటం జరిగింది అని వాపోయారు.దళితుడనని చులకనభావం తో మాట్లాడినటువంటి డి ఈ ఈ పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## కేజీబీవీ లో నాన్ టీచింగ్ సిబ్బంది భర్తీ ఆహ్వానం

ప్రజా గొంతుక నవంబర్ 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండల కేంద్రం లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు గల నాన్ టీచింగ్ సిబ్బంది భర్తీకి మండలంలోని ఆసక్తి గల అర్హత గల అన్ని కులాల స్థానిక మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నావి అని,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు పోస్టుల ఖాళీల వివరాలు.నైట్ వాచ్మెన్, వంట కుక్,స్వీపర్ కమ్ స్కావెంజర్ ఒక్కొక్క పోస్టు ఖాళీలు కలవని తెలియజేయడం జరిగింది.పోస్టులకు దరఖాస్తు చేయు అభ్యర్థులు వయస్సు తేదీ 01 అక్టోబర్ 2024 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండి 45 సంవత్సరాల వయస్సులోపు అర్హులై ఉండాలి. దరఖాస్తు సమర్పించవలసిన తేదీ 12 నవంబర్ 2024 సాయంత్రం 5 గంటల లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ములకలపల్లి లో సమర్పించగలరని మండల విద్యాశాఖ అధికారి తెలియజేయడం జరిగింది.పోస్ట్ లకు అర్హత నైట్ వాచ్మెన్ వంట కుక్ పోస్టులకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి,స్వీపర్ కమ్ స్కావెంజర్ పోస్ట్ కు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.సమర్పించవలసిన ధ్రువపత్రాలు విద్యార్హత మార్కుల జాబితా,స్టడీ సర్టిఫికెట్స్,కుల ధ్రువీకరణ పత్రం,రెసిడెన్షియల్ సర్టిఫికెట్,ఆధార్ కార్డ్,బయోడేటా ఫామ్ పూర్తి వివరాలతో నింపి అన్ని జిరాక్స్ కాపీ లలో గెజిటెడ్ ఆఫీసర్ సంతకాలు చేయించి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించ వలసిందిగా తెలియజేశారు.

# కుటుంబ సర్వేను పరిశీలించిన నర్సాపూర్ ఎమ్మెల్యే.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 07 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పరిశీలించారు. సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు పకడ్బందీగా మీ సర్వే నిర్వహించాలని ఆమె సూచించారు. ప్రజలు ఈ సర్వేలో పాల్గొని సహకరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ లాయక్,యాద గౌడ్,బిక్షపతి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం విజయవంతం

గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు

గంగారం న్యూస్ ప్రజా గొంతుక 07/11/2024 సమయం ఈరోజు 12 గంటలకు



రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ఉమ్మడి కోమట్లగూడెం గ్రామపంచాయతీ లోని పెద్ద చెరువు లో ఈరోజు చేప పిల్లల ను వేయడం జరుగుతుంది కావున గ్రామాలలోని రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు

# గ్రామపంచాయతీ ఎన్నికలు అందరి దృష్టి వారిపైనే.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 07:

కులగనున్న తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీనికోసం 2,3 నెలల సమయం పట్టనుండగా గ్రామాలలో ఆశావహులు అప్పుడే ఎన్నికల సన్నాహాల్లో మునిగి తేలుతున్నారు. కులాలు, కాలనీల వారిగా లెక్కలు వేసుకుంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లిన వారి వివరాలను సేకరిస్తున్నారు.ఫోన్లు చేసి మామా, బాబాయ్,అల్లుడు అంటూ వరుసలు కలుపుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

# కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టుభద్రుల నియోజకవర్గం నుండి ఉద్యమ యువ నేత సద్దాం హుస్సేన్ పోటీ.

ఒక్కఅవకాశం ఇవ్వండి శాసనమండలిలో నిరుద్యోగుల గొంతును వినిపిస్తా.
జీవో నెంబర్ 46, 317 జీవలను రద్దు చేయిస్తా.
ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)



మెదక్ కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ నియోజకవర్గం లోని నిరుద్యోగుల కోసం కోచింగ్ సెంటర్లు నా సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సద్దాం హుస్సేన్ తెలిపారు, 2025 ఫిబ్రవరిలో జరిగే పట్టబద్రుల నియోజకవర్గం నుండి మెదక్ జిల్లా పాపన్నపేట గ్రామవాసి అయినటువంటి సద్దాం హుస్సేన్%హూ.దీజు‌ు% పోటీకి సిద్ధమవుతున్నానని ప్రజా గొంతుకతో తెలిపారు ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని నిరుద్యోగుల కోసం నిరంతరం నిరుద్యోగుల హక్కుల కోసం శాసనమండలిలో నా యొక్క గొంతును వినిపిస్తానని, నిరుద్యోగ భృతి కోసం శాసన మండలి లో ప్రస్తావిస్తానని, సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు,మలిదశ ఉద్యమంలో 2009లో ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడే ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేను తెలంగాణ ఉద్యమంలో టీజేఏసీ జూనియర్ కాలేజ్ పాపన్నపేట కన్వీనర్ గా రిలే నిరాహార దీక్షలు బందులు రాస్తారోకోలు చేశానని,నిరుద్యోగులు నన్ను శాసనమండలికి పంపిస్తే నిరుద్యోగుల సమస్యలతో పాటు యువ నేతగా శాసన మండలి లో చరిత్రకి ఎక్కుతానని ఆయన ప్రజా గొంతుక మీడియాముఖంగా తెలిపారు, నిరుద్యోగులు ఎప్పుడు ప్రభుత్వానికి ఎన్నికల ముందటనే గుర్తుంటారని ఎన్నికలు అయిన వెంటనే నిరుద్యోగులను గోస ఎవరు పట్టించుకోరని తెలిపారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజా గొంతుక న్యూస్

మహమ్మదాబాద్ నవంబర్ 7 మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని ఏఈఓ మౌనిక సూచించారు. గురువారం మండలంలోని గాదిర్యాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తేమ లేకుండా బాగా ఎండ ఎండబెట్టుకొని తీసుకురావాలని అన్నారు . ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో. వీబీ కే వెంకటమ్మ, రైతులు పొగాకు ఆంజనేయులు, పులి అనంతయ్య, కురువ మల్లయ్య, బసమోల్ల అంజయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## హైద్రాబాద్ లో జరుగు వామపక్ష పార్టీల ఐక్య

# కార్యచరణ సెమినార్ కు తరలి

## వెళ్లిన ఎంసిపిఐ యూ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ ఐక్య కార్యచరణ సెమినార్ కు సూర్యాపేట నుండి గురువారం ఎం సిపిఐ యు నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ సామాజిక న్యా యం కమ్యూనిస్టులు ఐక్యత కోసం ఎం సి పి ఐ వ్యవస్థాపకులు ఓంకార్ కలలు కన్నా సహకారం కొరకు ఎం సి పి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి ఆధ్వర్యంలో జరుగుతున్న సెమినార్ కు దేశంలోని 18 కమ్యూనిస్టు పార్టీల అగ్ర నాయకులు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ తరలి వెళ్లిన వారిలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, జిల్లా నాయకులు సోమ గాని వెంకన్న, జీవరత్నం, వెంకన్న, సైదులు, ఏసు, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి లక్ష్మణ్ (లక్కీ) గారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట యువజన కార్యదర్శి ధనసరి సూర్య

మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న..
ప్రజా గొంతుక// ఏటూరునాగారం



//తేది :07.11.2024 అనగా గురువారం రోజున ఏటూరునాగారం పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి లక్ష్మణ్ గారు రెండు రోజులుగా ఆనారోగ్య సమస్యతో భాదపడుతున్నాడని తెలుసుకొని హన్మకొండ లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య గారు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న గారు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా, అజ్మాత్,ఫరూక్, ఆకుతోట అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు మీటర్లు లేని కుటుంబాలకు బిపిఎల్

# కరెంట్ మీటర్ల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిది

. వరంగల్ తూర్పు నియోజకవర్గం 41 వ డివిజన్లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మరియు లైన్మెన్ బొమ్మి.రాజు ఆధ్వర్యంలో మీటర్లు పంపిణీ చేశారు.కరెంటు మీటర్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ గారు మాట్లాడుతూ దారిద్ర రేఖ దిగువుగా ఉన్న కుటుంబాలకు కేవలం 825 రూపాయల గృహవిద్యుత్ కలెక్షన్ పొందే అవకాశం వచ్చినందున. ఈరోజు విద్యుత్ మీటర్లు లేని కుటుంబాలకు బిపిఎల్ మీటర్లు ఇవ్వడం జరిగింది ఈ అవకాశం ద్వారా అతి తక్కువ ధరకు కొత్త విద్యుత్ కనెక్షన్ పొందవచ్చు అందువల్ల ఎవరైనా విద్యుత్ మీటర్లు లేని వారికి ఈ అవకాశం వినియోగించగలరని కోరినారు.ఈ కార్యక్రమంలో 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద.సన్నీబాబు, కలకోట్ల.యాకూబ్,ఈదుల.బిక్షపతి,గాదే నవీన్,జన్ను.మనోజ్ కలకొట్ల.కవిత, విద్యుత్ అధికారులు మరియు డివిజన్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు



ఏలే చంద్రశేఖర్ వలిగొండ నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ.మండల పరిధిలోని గోకారం నుండి నేలపట్ల గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం గుంతల మయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఏలే చంద్రశేఖర్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా వెంటనే స్పందించి తన సొంత నిధులతో రోడ్డుపై మట్టిని పోయించి రోడ్డును చదును చేయించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల ప్రజలు ఏలే చంద్రశేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోకారం బీజేపీ నాయకులు పబ్బు రమేష్, చేర్క ప్రేమ్ కుమార్, పబ్బు విజయ్, ఏరువ కృష్ణ ,చెర్కశీను,ఆకుల శ్రీకాంత్, శీను తదితరులు పాల్గొన్నారు

# సెప్టిక్ ట్యాంక్ యజమానులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణం లోని సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాల యజమానులకు మీటింగ్ నిర్వహించారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనం కలిగిన ప్రతి ఒక్కరూ మున్సిపల్ ఆఫీసులో, దానికి సంబంధించిన లైసెన్స్ తీసుకోవాలని అంతేకాకుండా ఏదైనా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసినప్పుడు వాటి యొక్క వ్యర్థాలను తప్పనిసరిగా ఏస్కోనీ గుట్టలోని ఎఫ్ఎస్టిపి లో మాత్రమే వేయాలని వారికి తెలిపారు. ఎఫ్ఎస్టిపిలో కాకుండా బయట ఎక్కడైనా పారవేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు 5 వేల నుండి 10 వేల రూపాయల వరకు జరిమానా విధించబడునని తెలిపారు.

# వలిగొండలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



వలిగొండ నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో గురువారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరి కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ జిల్లా పరిషత్ సిఈఓ శ్రీమతి ఇన్ శోభారాణి వెంకటేశ్వర కాలనీలో.సర్వేను పరిశీలించారు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి వలిగొండ ప్రజల గోస వినండి.

తగిన నిధులు కేటాయించి సమస్యల పరిష్కారాన్ని చూపండి. సిపిఎం బహిరంగ విజ్ఞప్తి
వలిగొండ నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ.మండల పరిధిలోని సంగెం గ్రామానికి మూసీ కాలువ వెంట పాదయాత్ర చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మండల ప్రజల గోసవిని తగిన నిధులు కేటాయించి సమస్యల పరిష్కారాన్ని చూపాలని సిపిఎం మండల కమిటి బహిరంగ విజ్ఞప్తి చేస్తుంది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి ఈ కింది సమస్యలను తీసుకొస్తున్నాం.మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం వెంటనే పూనుకోని కార్యాచరణ ప్రకటించాలని మూసీ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్ గా గుర్తించి నిధులు కేటాయించాలని,భీమలింగం కత్వ వద్ద మరియు ఆసిఫ్ నగర్ కాలువ నెమలి కాల్వ వద్ద %ూూ% ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని అదేవిదంగా బీమలింగం, పొద్దుటూరు మూసీ వంతనలపై,హై లెవల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని,ధర్మారెడ్డి పల్లి కాలువకు ధ్వంసమైన బ్రిడ్జిలను,కల్వర్టులను,తూముల మరమ్మత్తుల కోసంనిధులు కేటాయించాలని, బీమలింగంను పర్యాటక కేంద్రంగా మార్చి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బునాది గాని కాలువలోకి గోదావరి జలాలను అందించాలని,గోకారం పహిల్వాన్ పురం గ్రామాల చెరువులను మినీ రిజర్వాయర్లుగా మార్చి గోదావరి జలాలతో నింపాలని,వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను వెంటనే మంజూరు చేయాలని,వలిగొండ పేరుతో బీబీనగర్ కొనసాగుతున్న బాలికల గురుకుల పాఠశాలలను వలిగొండకు మార్చి నూతన భవనాలను నిర్మించాలని,త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చి పేద,చిన్న సన్న కారు రైతులు భూనిర్వాసితులు కాకుండా ఆదుకోవాలని కోరారు..ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి లు ఉన్నారు

# కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్‌ను 10 వేలకు పెంచాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇస్తామన్న రూ. 6 వేలకు పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలి.
పెన్షన్ పెంపు కోసం డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగారెడ్డి అధ్యక్షతనతో ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశంలో ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్‌ను రూ. 10,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000లకు పెంచుతామని హామీ ఇచ్చి, ఇంకా అమలు చేయకపోవడంపై విమర్శలు చేశారు. పెన్షన్ పెంపుతో పాటు ఇతర హామీల అమలుకు డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు.దేశంలో 15 శాతం మంది వికలాంగులు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ 2017 వంటి చట్టాలు అమలులో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. 2015లో ప్రారంభించిన యాక్సెసబుల్ ఇండియా క్యాంపెయిన్ 2024 నాటికి పూర్తవ్వలేదని, ప్రభుత్వం చట్టపరంగా వికలాంగులకు రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు ఇవ్వాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని, వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పిడి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి జెర్కొని రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎన్పిఆర్డి రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులను ఆదుకుంటాం...

వారికి మెరుగైన వైద్య సదుపాయం అందిస్తాం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



విధుల్లో ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు గాయపడిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఆదుకుంటామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. కోరుట్ల పట్టణంలో పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ పారిశుద్ధ ట్రాక్టర్ ను ఢీకొని ఆరుగురు మున్సిపల్ సిబ్బందికి గాయాలుకాగా పరిస్థితిపై ఆరా తీశారు. కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి గాయాల పాలైన పారిశుద్ధ సిబ్బందికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని సూచించారు. కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. విధుల్లో ఉండే పారిశుద్ధ్య కార్మికులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే అనుకోని ప్రమాదాలు జరుగుతాయని, సిబ్బంది అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# ప్రభుత్వం తప్పు చేస్తే ప్రశ్నించే హక్కు ప్రతిపక్షానికి ఉంది :- సబితా ఇంద్రారెడ్డి

పోలీసుల కుటుంబాలు రోడ్డు ఎక్కి ధర్నా చేస్తే ఏనాడు పట్టించుకోని బండి సంజయ్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్ నవంబర్ 7





మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి గతంలో కెసిఆర్ హయాంలో ఇచ్చినటువంటి కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయల చెక్కు మాత్రమే అందజేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వీరందరికీ కూడా భవిష్యత్తులో తులం బంగారం ఖచ్చితంగా ఇవ్వాలని ఎమ్మెల్యే తెలిపారు.అంతేకాకుండా ఏ రంగం చూసినా అతలాకుతలం అయిందని పరిపాలన పై అవగాహన లేకుండా పరిపాలిస్తున్నారని 11 నెలల్లోనే వీరి పరిపాలన ప్రజలకు అర్థమైందని సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు.బండి సంజయ్ ఎంతసేపు కేసీఆర్ కేటీఆర్ లను తిట్టడం తప్ప ప్రజా సమస్యల పైన దృష్టి పెడితే బాగుండు కేంద్రమంత్రి పోలీసుల కుటుంబాలు రోడ్డు ఎక్కి ధర్నా చేస్తే సమస్యలు కూడా తెలుసుకోకుండా రేపు తిట్ల పురాణం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళనతో పేదల జీవనస్థితిగతులు మారుతాయి

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి
వలిగొండ నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి.



మూసీ ప్రక్షాళన ద్వారా లక్షలాది మంది పేదల జీవనస్థితిగతులను మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ పాదయాత్రను పురస్కరించుకొని గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా సంగెం వద్ద ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ఉన్న మూసీ నది రానురాను మురికి కూపంగా మారిపోయిందని, గడచిన 42 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం తనకుందని, మూసి ప్రక్షాళనకు అన్ని ప్రభుత్వాలు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది సాహసోపేతమైన చర్య అని అన్నారు. సాగునీటితో పాటు, తాగునీరు అందించడమే కాకుండా, మూసీ పరివాహక ప్రాంతంలోని లక్షలాది పేద ప్రజల జీవన పరిస్థితులను మార్చేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది కష్టమైనప్పటికీ, ఇబ్బంది అయినప్పటికి ఖచ్చితంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు మూసినది లక్షలాది మందికి సాగు, తాగునీరు ఇచ్చిందని, అలాంటిది ఈరోజు మూసి వెంట నడవలేని పరిస్థితి ఉందని, దుర్గంధంతో ఉన్న మూసీ నదిని దుద్దీకరణ తర్వాత సాగునీటిని, తాగునీటిని అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మేనిఫెస్టోలో ఈ విషయాలు తాము పొందుపరచనప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టినరోజున మూసీ నది వెంట పాదయాత్ర చేసి మూసీని శుద్ధీకరణ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని అన్నారు .దీని ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, అందుకే మూసీ నది శాశ్వత పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ జి . సుధీర్ బాబు, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, డిపిఓ సునంద రోడ్లు భవనాల శాఖ నల్గొండ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అర్హత లేని వైద్యం... రోగుల ప్రాణాలతో చెలగాటం

అశాస్త్రీయ చికిత్సా విధానాలతో అర్శమొలల వైద్యం మొలల వైద్యం పేరుతో ఒక్కో పేషంట్ నుండి రూ. 30,000 పైగా వసూలు చేస్తున్నట్లు వెల్లడి ప్రజా గొంతుక, హుజూర్ నగర్

ప్రస్తుత జీవన విధానంతో చాలా మంది పైల్స్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక్కసారి పైల్స్ వస్తే నరకయాతన ఉంటుంది. ఒకే చోట కదలకుండా కూర్చోలేక.. సరిగ్గా నడవలేక.. బాధపడుతుంటారు. పైల్స్ ను మన భాషలో అర్శమొలలు అంటారు.ప్రతి నలుగురిలో ఒకరిని అర్శ మొలల సమస్య వేధిస్తోంది దాన్ని ఆసరాగా చేసుకొని అర్శమొలల చికిత్సా కేంద్రాలలో అశాస్త్రీయ చికిత్సా విధానాలతో రోగులను దోచుకుంటున్నారు.మొలల వైద్యం పేరుతో ఒక్కో పేషంట్ నుండి దాదాపు రూ. 30,000 పైగా వసూలు చేస్తున్నట్లు రోగులు తెలిపారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం అర్శమొలల దవాఖానల ఇష్టారాజ్యంగా మారింది సరైన అర్హత లేకుండా చట్టవిరుద్ధంగా అర్శ మొలల చికిత్స కేంద్రాలు, క్లినిక్‌లు మరియు క్లినిక్ దగ్గరలోనే ఇన్‌పేషెంట్స్ కొరకు పడకలను(బెడ్స్) ఏర్పాటు చేసి ప్రత్యేక కేంద్రాన్ని నడుపుతూ ఇన్‌పేషెంట్ రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు ఇంజెక్షన్లు మెడికల్ పెరిఫెరల్స్ ఫార్మసిస్ట్ లేకుండానే అమ్మకాలు జరుగుతాయి. ఈ కేంద్రాలలో స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, అనస్థీషియా ఇంజక్షన్లు మోతాదుకు మించి రోగులకు ఇవ్వడం రక్త నమూనా సేకరణ పాయింట్ కోసం డయాగ్నస్టిక్ సెంటర్లతో మీలాఖత్ అయి రోగులను పీల్చి పిప్పిచేస్తున్నారు అనస్థీషియా (మత్తు)డాక్టర్ లేకుండానే రోగులకు మత్తుసూది వేసి పైల్స్, ఫిస్టులా తో పాటు వంటి ఆపరేషన్ చేయడం కనీస అర్హత లేని సిబ్బంది సెలైన్ బాటిళ్లు ఎక్కించడం,సూదులు వేసి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నరు.సరైన అర్హతలు లేకుండా అర్శమొలల కేంద్రాలు , ప్రైవేట్ క్లినిక్స్ , డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ అడ్డగోలు ట్రీట్మెంట్ చేస్తున్న బోగస్ వైద్యుల సర్టిఫికెట్లను పరిశీలించి ప్రజలకు తెలియజేయాలని అనుమతులు లేని అర్శమొలల చికిత్సా కేంద్రాలు, ప్రైవేట్ క్లినిక్‌లు డయాగ్నస్టిక్ సెంటర్లపై జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆకస్మిక తనిఖీలు చేసి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటి సర్వే మండల వ్యాప్తంగా ప్రారంభమైనది.మూడు రోజులపాటు కుటుంబాలను గుర్తించే పనిలో అధికారులు ఉన్నారని, ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయని గుర్తించి స్టిక్కర్లు అతికించడం జరిగింది. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏ అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారని అన్నారు. కుటుంబాల సామాజిక ఆర్థిక, రాజకీయ ,విద్య ,ఉపాధి ,కుల వివరాలను నమోదు చేస్తారు. 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు కుటుంబ సభ్యుల పేర్లతోపాటు అందరి మొబైల్ నెంబర్లు సేకరిస్తారు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారు. అధికారులు ఏయే వివరాలను సేకరిస్తారంటే కుటుంబ సభ్యుల వారిగా విద్య చదివిన మాధ్యమం ఉద్యోగం ఉపాధి వ్యాపారం వార్షికాదాయం తెలుసుకుంటారు. వివరాలు సేకరిస్తారు ఇప్పటివరకు విద్య ఉద్యోగాలలో పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు గత ఐదేళ్లుగా పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి తీసుకున్న రుణాలు దేనికోసం ఉపయోగించారన్న అంశాలు కూడా అడుగుతారు.

# ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ తో యుద్ధమే.

మాటలతో మభ్యపెట్టడం కాదు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని అమలుపరచు..ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేయడమంటే మాజాతుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడమే.ఎస్సి వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలి.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్






రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో భారీ బహిరంగ సభ ఎస్సి వర్గీకరణను అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ తో యుద్ధమే కొనసాగుతుందని, సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే అసెంబ్లీ సాక్షిగా దేశంలో మేమే మొదట వర్గీకరణ అమలు చేస్తామని, అన్ని నోటిఫికేషన్లకు వర్తించేలా ఆర్డినెన్సు తెస్తామని మోసపు మాటలు చెప్పిన ముఖ్యమంత్రి ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ నమ్మకద్రోహం చేస్తున్నాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణలి మండిపడ్డారు.ఎస్సి వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావడానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభను ఈ రోజు తుక్కుగూడ లో కళ శ్రీ గార్డెన్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సభకు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నమ్మితే ఎంత మోసం చేస్తాడో టీచర్ల ఉద్యోగాల నియామకాలతో తేలిపోయిందని, 11 వేయిలకు పైగా ఉద్యోగాల్లో ఎస్సి వర్గీకరణ లేకపోవడం వలన మాదిగ, మాదిగ ఉప కులాలు తీవ్రంగా నష్టపోయాయని, మరల గ్రూపు 1,2,3,4 ఉద్యోగాలు, వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగాలను కూడా మనకు దక్కకుండా రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.ఎస్సి వర్గీకరణను అమలు చేయడానికి నిర్లక్ష్యం ఎందుకని, పక్క రాష్టాలు పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సి వర్గీకరణ అమలు చేస్తుంటే దేశంలో నేనే మొదట అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు.రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు చాలా వ్యత్యాసం ఉంటుందని మాటలను నమ్మి మోసపోవడం కాదు, తను ఆడే కమిషన్ నాటకాలు, మాటలతో మభ్యపెట్టడం కాదు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని అమలుపరచు అని హితవు పలికారు. ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేయడమంటే మాజాతుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడమేనని ఆలస్యం చేయకుండా తక్షణమే ఎస్సి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.30 ఏండ్లుగా అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా భారత అత్యున్నత న్యాయవ్యవస్థ ద్వారా సాధించుకున్న విజయాన్ని మన ధరికి చేర్చకుండా, మన నోటికాడి బుక్కను లాగేస్తున్న ద్రోహి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఎస్సి వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని, ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలను చేపట్టాలని అన్నారు.రేవంత్ రెడ్డి మోసంపై ధర్మ యుద్ధానికి సిద్ధం కావాలని, మన జాతులకు చేస్తున్న మోసాన్ని, ద్రోహాన్ని ప్రజలకు వివరిస్తూ యుద్ధానికి సిద్ధం చేయాలని అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలో ధర్మ యుద్ధ సభలు జరుగుతున్నాయని, తర్వాత రథయాత్రతో తెలంగాణలో ఉన్న అన్ని నియోజక వర్గాలు, మండలాలను చుట్టుముట్టి డిసెంబర్ 21న ఛలో హైదరాబాద్ తో ధర్మయుద్ధ మహాప్రదర్శనతో రేవంత్ రెడ్డి సర్కార్ తో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కళమండలి అధ్యక్షులు, ఎంఎస్పి సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, కేశపగా రాంచందర్ మాదిగ ఎమ్మెస్ఎఫ్ స్టేట్ సెక్రటరీ భైరపోగు శివకుమార్ మాదిగ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, ఎంఎస్పి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, సిద్దులు మాదిగ, పోతుగంటి కృష్ణ,సీనియర్ నాయకులు శంకర మాదిగ బచ్చలకూర స్వామి మాదిగ,బక్కని రవి మాదిగ, బొర్ర రవి, జంగయ్య ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాను, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శివాజి, మహేష్, మహిళా నాయకురాలు సలోని, సౌజన్య, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు... సామాజిక ఉద్యమ నమస్కారాలు....

## ముందస్తుగా ఎమ్మెల్యే విజ్జన్న జన్మదిన వేడుకలు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో పెద్దపల్లి శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ , ప్రజా నాయకుడు చింతకుంట విజయరమణ రావు జన్మదిన సందర్భంగా ముందస్తుగా గ్రామ రైతులతో కలిసి ఘనంగా నిర్వహించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ విజ్జన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచేందుకు ఆ భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుంచం మల్లయ్య,రాజమల్లు , ప్రభాకర్,రాజేశం, సురేష్ , రాహుల్, శ్రీకాంత్,మల్లయ్య , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :





ఓదెల మండలం లోని జీలకుంట గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ రెడ్డి మరియు కనగర్తి గ్రామానికి చెందిన కుందారపు రాజయ్య ఇరువురు విద్యుత్ ప్రమాదంతో మరణించడంతో విద్యుత్ శాఖ ద్వారా ప్రమాద భీమా కింద ఒక్కొక్కరికి 5,00,000 /- లక్షల రూపాయల చెక్కులను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు మొత్తంగా 10,00,000 రూపాయలు అందించారు.

## ఉద్యమ నేతకు ఘన సన్మానం

సదర్ పండుగ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి నరేష్ నేత ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం



మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో యాదవ సంఘం అధ్యక్షులు పాండు యాదవ్ వెంకటేష్ యాదవ్ కుమార్ యాదవ్ ఇతర గ్రామస్తులు అందరు కూడా కలిసి నరేష్ నీ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సబితా ఇంద్రారెడ్డి నివాసంలో మాజీ మంత్రి కేటీఆర్



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ని శ్రీనగర్ కాలనీలో తన నివాసం కి విచ్చేసిన బిమాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు బి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో కరెంట్ కొరత లేకుండా చూడాలి కేఎల్ఆర్

విద్యుత్ అధికారులతో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ అధికారులతో మాట్లాడడం జరిగింది ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్ నవంబర్ 7



మహేశ్వరం నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో ఎస్ఈ, డీఈ, ఏడీ సహా ఏఈలు మర్యాదపూర్వకంగా లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ.... ట్రాన్స్ఫార్మర్ల కొరత, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అవసరమైన కరెంటు సామగ్రి కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. భవిష్యత్ (20 ఏళ్ల పాటు) విద్యుత్ అవసరాలకు దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ఏర్పట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గురునాథ్ పెళ్లి నుండి లోతుకుంటకు గుంతలు పూడ్చివేత.



డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.
వలిగొండ నవంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల పరిధిలోని గురునాథ్ పెళ్లి గ్రామం నుండి లోతుకుంటకు వెళ్లే దారిలో. రోడ్డు గుంతలమయం కావడం వలన. ఆరోడ్డులో ప్రయాణించే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్న విషయం తెలుసుకున్న. డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆయన సొంత నిధులతో టిప్పర్లను ఏర్పాటు చేయించి ఎర్రమట్టిని గుంతలు ఉన్న ప్రాంతంలో పోయించి జెసిబి తో సదును చేయించినారు.అక్కడి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నర్రాముల కొమురయ్య సంగి రమేష్. తోట వెంకటయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్



ప్రజా గొంతుక పెబ్బేరు

మెప్మా ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని చెలిమిళ్ల లో ఏర్పాటుచేసినటువంటి వరిధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్,మార్కెట్ కమిటీ చైర్-పర్సన్ గౌని ప్రమోదీని పాండేశ్వర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ గోపిబాబు,మరియు వివిధ పార్టీల నాయకులు మహిళలు రైతులు మెప్మా అధికారులు పాల్గొన్నారు...

## సామాజిక ఆర్థిక విద్య ఉపాది రాజకీయ మరియు కుల సర్వే




ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేయడానికి వచ్చిన అధికారులకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ అనంతరం కలకొట్ల యాకూబ్ మాట్లాడుతూ 41 వ డివిజన్ ఎస్సీ కాలనీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ ఆదేశానుసారం అధికారులు చేపట్టే సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

# డి టి డి ఓ సస్పెన్షన్ ని వెనక్కి తీసుకోవాలి

బాధ్యులైన ఏ టి డి ఓ. వార్డెన్ లను సస్పెండ్ చేయాలి ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు

ప్రజా గొంతుకా న్యూస్ మంచిర్యాల జిల్లా



గురువారం సాయికుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వాంతులు, విరోచనలు జరిగిన సంఘటనకు నిర్లక్ష్యం వహించిన వార్డెన్ ని, మరియు ఏ టి డి ఓ ని వెంటనే సస్పెండ్ చేయాలి. అదే విదంగా నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న డి టి డి ఓ సస్పెన్షన్ ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘల నాయకులు డిమాండ్ చేశారు.వార్డెన్ ని, ఏ టి డి ఓ ని సస్పెండ్ చేయకుండా డి టి డి ఓ ని సస్పెండ్ చేయటం లో మాకు చాలా అనుమానాలు ఉన్నాయని తెలిపారు.వెంటనే డి టి డి ఓ సస్పెన్షన్ ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని,ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోవి. కిషన్, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట ప్రదాన కార్యదర్శి. ఆడ జంగు,తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి.పెందోర్ హన్మంతు, తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెట్. ఆత్రం జంగు, తుడుందెబ్బ కాసిపేట మండల గౌరవ అద్యక్షులు. సోయం సూరు. రాయిసిడం జంగు తదితరులు పాల్గొన్నారు

# 42వ డివిజన్లో ఇంటింటి కుటుంబ సమగ్ర

## సర్వేను ప్రారంభించిన కార్పొరేటర్ :గుండు చందన పూర్ణచందర్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా /ప్రతినిధి:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేలో మన 42వ డివిజన్ ప్రజలందరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు.గురువారం రోజున 42వ డివిజన్ రంగశాయిపేటలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ఈ సర్వేను నిర్వహించడానికి డివిజన్లోని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని అన్నారు. మన డివిజన్లో మెప్మాకు చెందిన ఆర్పిలను ఏన్యూమరేటర్లుగా అధికారులు నియమించారని తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు అన్ని వాడల్లో ఈ సర్వే కి సంబంధించిన స్టిక్కర్లను వేస్తారని, 10వ తేదీ నుండి ప్రతి ఇంటికి వచ్చి సర్వేను నిర్వహిస్తారని ఈ సర్వే 15 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆరోగ్యం, సుమలత, ఎన్యుమరేటర్లు మాడిశెట్టి కవిత, భక్కి రమాదేవి, బజ్జూరి సురేఖ, ఏలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకల, కైరం కొండ మహేశ్వరి, ఏనబోతుల రజిత, ఏనబోతుల మమత, కే స్నేహలత, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# 41వ డివిజన్లో ఎస్సీ కాలనీలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు :కలకట్ల.యాకుబ్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా /ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేలో మన 41వ డివిజన్ ప్రజలందరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ కోరారు.



గురువారం రోజున 41వ డివిజన్ ఉర్సు,ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకొట్ల యాకూబ్ ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా కలకొట్ల యాకుబ్ మాట్లాడుతూ ఈ సర్వేను నిర్వహించడానికి డివిజన్లోని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని అన్నారు. మన డివిజన్లో మెప్మాకు చెందిన ఆర్పిలను ఏన్యూమరేటర్లుగా అధికారులు నియమించారని తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు అన్ని వాడల్లో ఈ సర్వే కి సంబంధించిన స్టిక్కర్లను వేస్తారని, 10వ తేదీ నుండి ప్రతి ఇంటికి వచ్చి సర్వేను నిర్వహిస్తారని ఈ సర్వే 15 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు.

# నవంబర్ 30 లోగా సీఎంఆర్ రైస్ డెలివరీకి పక్కా పర్యవేక్షణ

అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్ కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని నవంబర్ 30లోగా పూర్తి చేసేలా పక్కా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ పై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 సంబంధించి బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు. సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దారులు, ప్రతిరోజు సీఎంఆర్ రైస్ డెలివరీ పక్కగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రేషన్ షాపులను రెగ్యులర్గా తనిఖీలు నిర్వహిస్తూ రేషన్ స్టాక్ వివరాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. .

# ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమం పట్టించుకోవాలి : ఎన్.యూ.జే. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌనిములుగు జిల్లా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్. జె.యు)కమిటీ ఎన్నిక.

ములుగు, నవంబర్,7 (ప్రజా గొంతుక న్యూస్ జిల్లా ప్రతినిధి):








గత రెండు దశబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం సంకట స్థితిలో ఉన్నప్పటికి తరుణంలో కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కమిటీల పేరుతో కాలయాపన చేయడం వల్ల జర్నలిస్టుల సమస్యలు పెరుగుతున్నాయని, అందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో జర్నలిస్టుల సంక్షేమ పథకాలు సమర్థ వంతంగా అమలు చెయ్యాలని ఎన్.యూ.జే. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు.జర్నలిస్ట్ ఉద్యమ నిర్మాణంలో భాగంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ములుగు జిల్లా కేంద్రంలో జరిగింది.ఈ సందర్భంగా పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ, గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల జర్నలిస్టులు ఎన్నో ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం చురుకుగా ముందుకు రావాలని పురుషోత్తం నారగౌని సూచించారు.ప్రభుత్వం ఒక్క జర్నలిస్టు యూనియన్ ను మాత్రమే నమ్ముకుంటే, గత ప్రభుత్వం లాగా నట్టేట మునుగుతుందని అన్నారు. ప్రభుత్వ కమిటీల లో అన్ని రిజిష్టర్డు యూనియన్ల కు భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎంప్యానెల్ మెంట్ వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. టి.ఎస్.జే.యూ. ములుగు జిల్లా కమిటీ ఎన్నికలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలో చల్లగురుగుల రాజు అధ్యక్షుడిగా, సంగ రంజిత్ ప్రధాన కార్యదర్శిగా ఏక గ్రీవంగా ఎన్నికైనారు. గౌరవాధ్యక్షులుగా శ్రీ పి నగేష్, ఉపాధ్యక్షులుగా ఏ నరేష్, ఎన్ హరినాధం గౌడ్, కే మహేందర్, ఎస్ కిరణ్, జాయింట్ సెక్రటరీగా పి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టి రాజు, ఎండి హజీజ్, జగన్ కే రాజు, కోశాధికారి పి. స్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కవ్వంపల్లి అనిల్ కుమార్, ఆర్ కుమారస్వామి,కే రవి, ఎస్ సామరాజు, ఏ కోటి ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ త్వరలోనే జర్నలిస్టుల సంక్షేమం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలులోకి తీసుకురావాలని అనిల్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి పి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ , పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ లేకుండా కొనసాగుతున్న రోడ్డు పనులు,నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు పనులు పూర్తి చేయాలి: సిపిఎం పార్టీ ములుగు మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.







ములుగు నవంబర్ 7: ములుగు మండలం కాసిం దేవి పేట గ్రామం నుండి, అంకన్నగూడెం గ్రామం వరకు, ప్రారంభమైన డబుల్ రోడ్డు నిర్మాణ పనులను సిపిఎం పార్టీ ములుగు మండలకమిటీ ప్రతినిధి బృందంఈరోజు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా మాట్లాడుతూ, రోడ్డు పనులు ప్రారంభమై 20 రోజులు అవుతున్నా దాదాపుగా రెండు కిలోమీటర్ల దూరం కంకర పోయడం పూర్తయింది. ఇప్పటివరకు ఒక్క చుక్క నీళ్ళు కూడా పోయలేదని, ఈ రోడ్డు నుండి సర్వాపురం,అంకన్నగూడెం, పెగడపల్లి ,రాయినిగూడెం, కొత్తూరు, పంచోత్కలపల్లి గ్రామ పంచాయతీ ల పరిది లోని చుట్టుపక్కల ఉన్న గ్రామాల వరి ధాన్యం ఈ రోడ్డు నుండే రావాల్సి ఉందని ఒక్కో లారీలో సుమారుగా 600 నుంచి 700 బస్తాల లోడుతో లారీలు వస్తాయని, అలాగే ఈ గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి వారి అవసరాల నిమిత్తం రోజు ఈరోడ్డు మీదుగా ప్రయాణం చేస్తుంటారని అన్నారు. ఇలా నీళ్లు పోయకుండా రోలింగ్ చేయకుండా, ఒకే రోజు మోరి( కల్వర్ట్) తీసి వేయడం జరుగుతుందని గఫూర్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా వేయడం వల్ల భవిష్యత్తులో రోడ్డు కుంగిపోయే ప్రమాదం ఉందని, ఇలా గతంలో నిర్మించిన కన్నాయిగూడెం, దేవగిరిపట్నం, గ్రామాల మధ్య ఉన్న మోరీల వద్ద గుంతలు పడ్డాయని అధికారులు సరైన విధంగా పరిశీలన చేయక నాణ్యత ప్రమాణాలను పాటించకుండా రోడ్ల నిర్మాణం జరుగుతుందని వెంటనే అధికారులు స్పందించి సరైన పద్ధతి లో రహదారుల నిర్మాణాన్ని చేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న రోడ్లు పందికుంట క్రాస్ నుండి పందికుంట గ్రామం వరకు కంకర పోసి రెండు నెలలు దాటిన ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదని, రామచంద్ర పురం నుండి, శ్రీనగర్ క్రాస్ వరకు కంకర పోసి అనేక రోజులు గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తి కాలేదని, అలాగే ములుగు నుండి, అన్నం పెల్లి, దేవగిరిపట్నం, కాసిందేవిపేట వరకు, రోడ్డు పనులు నత్తనడకన సాగుతు ఉన్నాయని, అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, మండల వ్యాప్తంగా ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ములుగు మండల కమిటీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గుండెబోయిన రవి గౌడ్, జన్ను దేవేందర్, శోభన్, గట్టు నారాయణ, గద్దం సర్వేశం, శ్యామల రమేష్,ఈసం ముత్తారావు తదితరులు పాల్గొన్నారు.

# తేమ, తరుగు పేరోతో రైతులను దగా చేయొద్దు

గొనె సంచులు అందుబాటులో ఉంచాలి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

పెనగడపలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక (ప్రతినిధి) నవంబర్ 7 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(చుంచుపల్లి) తేమ, తరుగు పేరుతో రైతులు రైతులను దగా చేయొద్దని, కేంద్రంపై అధికారులు, సొసైటీ భాద్యులు నిత్యం పర్యవేక్షించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. మండల పరిధిలోని పెనగడప గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాగురుతోందని, తక్షణమే ప్రతిపాదిత గ్రామాల్లో కేంద్రాలను సత్వరమే ఏర్పాటు చేయాలని, కేంద్రాల సంఖ్యను పెంచడం ద్వారా రైతులకు రవాణా ఖర్చులు ఆదా అవుతాయన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించి ప్రభుత్వ మద్దతు ధరతోపాటు బోనసును పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కేంద్రాల రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా మిల్లర్లు కొనుగోలు చేయాలనీ, గొనె సంచుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డిఎంఓ త్రినాథ్ బాబు, ఏడిఏ నర్సింహారావు, తహసీల్దార్ పి కృష్ణ, డిటి ఉమా మహేశ్వరరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఏఓ రాజేశ్వరి, డిసిసిబి మేనేజర్ శాంతి రాఘమయి, ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధ రావు, డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, ఏఈఓ మమత, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, ఆడిటర్ హనుమన్, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు సలిగంటి శ్రీనివాస్, ననీడాల సుధాకర్, మన్నెం వెంకన్న, గుత్తుల సత్యనారాయణ, కట్టా నాగయ్య, కట్టా సాంబశీవ రావు, మన్నే నాగేశ్వర రావు, కట్టా సంతోష్, మన్నెం భద్రయ్య, ఉదయ్, చిన్న రామయ్య, హమాలీ మేస్త్రి చింతా నాగేశ్వర రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హార్వెస్టర్ వరి కోత సమయంలో 18-20 ఆర్పిఎమ్ నిర్వ హించాలి ::ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**రైతులకు అవగాహన కల్పించాలి. ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**



ములుగు నవంబర్ 7:ప్రతి హార్వెస్టర్ వరి కోత సమయంలో 18-20 ఆర్పిఎమ్ నిర్వహించాలనీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో 2024-25 ఖరీఫ్లో పంట కోతలో పాల్గొన్న హార్వెస్టర్ యజమానులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్ మహేందర్ జి లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి హార్వెస్టర్ వరి కోత సమయంలో 18-20 ఆర్పిఎమ్ నిర్వహించాలనీ సూచించారు. తద్వారా మంచి వరి వస్తుందనీ, తాలూ, పండని ధాన్యం కూడా తొలగించబడుతుందనీ తెలిపారు. హార్వెస్టర్ ఈ విధానాన్ని అనుసరిస్తే, రైతులు వరి సగటు నాణ్యత కోసం మళ్లీ వరిని శుభ్రం చేయాల్సిన అవసరం ఉండదని, రైతులకు ఖర్చులు తగ్గుతాయనీ అన్నారు. అన్ని మండల వ్యవసాయ అధికారులు, హార్వెస్టర్ యజమానులతో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి స్పష్టమైన సూచనలు ఇవ్వాలని, రైతులకు అవగాహన కల్పించాలనీ తహశీల్దార్లందరికీ కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ పనిచేస్తుందా, గన్నీ సంచులు అందినాయా, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయా, ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు అయిన రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులను కూడా రైతులకు ప్రతిరోజు అధికారులు తెలియ జేయాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డిఓ ఎన్.వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డిఎండి సిఎస్ఓ. రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, డి ఎం, గిరిజన సహకార కార్పొరేషన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, తహసిల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, డిప్యూటీ తహశీల్దార్ నితీష్, హార్వెస్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ స్థల పరిశీలన



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

గురువారం రోజున రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు మామునూర్ ఎయిర్ పోర్ట్ ను సందర్శించి అనంతరం గుంటూరుపల్లిలో జరిగిన నక్కలపల్లి, గాడిపల్లి, గుంటూరుపల్లి గ్రామాలకు చెందిన ఎయిర్ పోర్టు భూ నిర్వాసితుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కె ఆర్ నాగరాజు, పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి, పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గార్లతోపాటు 41 వడివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు " కలకోట్ల యాకూబ్ " పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో ఫేక్ మెసేజ్ లు.మోసపూరితమైన మెసేజ్ లను నమ్మొద్దు. రెస్పాండ్ కావద్దు.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు నవంబర్ 7: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేరుతో, సైబర్ నేరగాళ్లు ఫేస్బుక్లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు.కలెక్టర్ దివాకర టి. ఎస్. పేరు, ఫొటోతో ఫేస్ బుక్ ఐడీని సృష్టించి సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే వారి ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్టు పంపిస్తున్నారు. వారు అక్సెప్ట్ చేసిన అనంతరం మెస్సెంజర్ లో మెసేజ్ లు పలువురికి మేసేజ్లు పంపించారు.దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు.పై నంబర్ మోసపూరిత మైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

## ధాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ధాన్యం సమస్యలపై రైతులు 7995050781 కు ఫోన్ చేయగలరు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో దాన్యం సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఫోన్ నెంబర్ 7995050781 కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు గన్ని సంచులు, లారీల వంటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఫోన్ నెంబర్ కు 7995050780 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే



ప్రజా గొంతుక నవంబర్ 7 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు.10 కోట్ల 05 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్న ముత్యాలంపాడు,తాళ్లపాయి బ్రిడ్జిలను పరిశీలించి వర్షాలు తగ్గుముఖం పట్టి వరద తాకిడి లేనందున త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్నారం,సీతారాంపురం,గుర్రాలకుంట గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతనంగా మూడు బ్రిడ్జిల వీకే రామవరం నికి ఒక బ్రిడ్జి మంజూరు అయ్యాయని 6 కోట్ల 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఈ బ్రిడ్జిల నిర్మాణం,అలాగే కుమ్మరిపాడు చాపరాలపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే నిర్మించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కులగణన దేశానికే రోల్ మోడల్ జాజుల శ్రీనివాస్ గౌడ్.

**ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్**



కుల గణనలో టిఆర్ఎస్, బిజెపి పార్టీల వైఖరి ఏమిటి కెసిఆర్, కిషన్ రెడ్డిలు కులగణనపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని, కుల గణన కు బీసీలు అందరూ సహకరించాలనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్. తెలిపారు. కుల గణన దేశానికే రోల్ మోడల్ కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి నిర్వహిస్తున్న కుల గణన సర్వేను స్వాగతిస్తున్నామని తెలిపారు. కులగణలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక కోటి 17 లక్షల పైచిలుకు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కులాల వారిగా డేటా లేకపోతే బీసీలకు కోటా దక్కదని తెలిపారు. బీసీ కుల గణన జరగకుండా బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసిఆర్, బిజెపి పార్టీ నాయకులు కిషన్ రెడ్డి కుల గణన వారి వైఖరి ఏమిటో తెలపడం లేదనీ, మీరు నోరు మెదిపి మీ వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పండి అని ప్రశ్నించారు. డీకే అరుణ, రాజాసింగ్, బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి లాంటివారు కులగల దేనికోసమని అడుగుతున్నారు వారికి తెలియదా కులగన దేనికోసమని వారికి తెలియదా పూటకు పార్టీ మార్చే మహేశ్వర్ రెడ్డి కులగనుల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కులగలపై వారి వైఖరిని తెలియజేయాలని కోరారు. లేనిపక్షంలో ఎలక్షన్ సమయంలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నాటి అద్వానీ మండల కమిషన్కు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బీసీలకు రాజకీయంగా చైతన్యం ఉంది అని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలు 2014లో నిర్వహించారని, 10 సంవత్సరాలు పూర్తయిందని అప్పటి జనాభా 132 కోట్లు ఉందని, 2024 లో 142 కోట్ల జనాభా అయిందని తెలిపారు. బీసీ కులాలపై కొంతమంది నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇలాంటి కుట్రలకు కేంద్ర రాష్ట్ర పార్టీలు బాధ్యత వహించాలని హెచ్చరించారు. అన్ని పార్టీలకు బీసీల 60 శాతం మద్దతు అవసరం ఉందని తెలిపారు. అలాంటప్పుడు బీసీలకు మీ మద్దతు ఉందా లేదా తెలపాలని కోరారు. కులగణన బీసీ ఆకాంక్షని తెలిపారు. కొంతమంది వ్యక్తులు బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వారు బీసీలపై కుట్రలు మానకపోతే తగిన సమయంలో బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. కులగనలకు కాంగ్రెస్ పార్టీ టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఎన్యూమారేటర్లు, సూపర్వైజర్ల పైన ఒక నోడల్ ఆఫీసర్ ని నియమించి ముఖ్యమంత్రి, సి ఎస్ లాంటి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమగ్ర సమగ్ర కులగణన సర్వేకు బీసీలు అందరూ సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి సిలివేరు శ్రీనివాస్, వెంకటేశం, సతీష్ నరేష్ భరత్ సాయి నవీన్ పవన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు .

# సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎద్దు హరీష్..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంనేడు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి బచ్చన్నపేట మండలం నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఎంతో మందికి ఆదర్శం అనీ సామాన్య కార్యకర్తగా రాజకీయాల్లో అడుగుపెట్టిన రేవంత్ ఆ తరవాత అంచెలంచెలుగా ఎదిగి సీఎం స్థాయికి ఎదిగారు.జడ్పీటీసీ తరవాత ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ తరవాత ఎంపీగా ఇప్పుడు ఏకంగా సీఎంగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. తెలంగాణ వచ్చిన తరవాత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ ను గద్దె దించడం అంటే అంత సులువైన విషయం కాదు. కానీ తన చురుకైన మాట తీరుతో, పనితనంతో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా వ్యవహరించి పీసీసీ పదవిని అందుకుతున్నారు. పీసీసీగా సైతం తమ మార్క్ చూపించిన రేవంత్ ఎన్నికల్లో పార్టీని ముందుండి నడిపించారు. దీంతో పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటూ ముఖ్యమంత్రి అయ్యారు. ప్రస్తుతం ఆయన తనదైన రీతిలో పాలిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు అని చెప్పారు.

# సిఎం పై అభిమానంతో పాదయాత్ర

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వగలబోయిన శ్రీకాంత్ గౌడ్ కొడవటూరు నుండి యాదగిరిగుట్ట వరకు 8వ తేదీన రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో ఉండాలని పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రం వరకు చేరుకున్న పాదయాత్రలో సీనియర్ నాయకుడు బాలకిషన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని యువకుని అభినందించి, శాలువతో సన్మానించారు. అనంతరం యువకుడు వగలబోయిన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శుక్రవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాదయాత్ర చేస్తున్నామని, వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సిద్దేశ్వరుడి ,యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు రేవంతన్న కు ఉండాలని ప్రత్యేక మొక్కులు చెల్లిస్తున్నట్టుగా తెలియజేశారు. చెప్పిన విధంగా ఆరు పథకాలను అమలు చేసి రానున్న రోజుల్లో రేవంతన్న ఆధ్వర్యంలో మరెన్నో సంక్షేమ పథకాలు రానున్నాయని అన్నారు. యాదగిరిగుట్టకు రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారు రానున్నారు కాబట్టి వారిని కలవనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, సందెల రాములు, కంఠం కరుణాకర్ ,మోహన్ రెడ్డి ,సిద్ధులు,సంజయ్, భాస్కర్ చారి, రాగిరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

